

జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి



- శిష్యుడు :- జ్ఞానికి **వ్యవహారం** ఉంటుందా?

  గురువు :- ఉంటుంది., **ఇతరుల** దృష్టిలో.

- శిష్యుడు :- **మహామాయ** అంటే?

  గురువు :- చింపితే చిరిగిపోతుంది **కరెన్సీ** నోటు., కానీ **చింపలేం.** అదే మహా మాయ.

- శిష్యుడు :- గురువు గారు! మా తమ్ముడు తమ **దర్శనానికి** త్వరలో వస్తున్నారు.

  గురువు :- నిజానికి వారు **ఇక్కడే** ఉన్నారు. శరీరం **తర్వాత** వస్తుంది. అంతే.

- శిష్యుడు :- ఒకరిని గురువుగా భావించి **సేవ** చేశాను చాలాకాలం;

  కానీ అతని వల్ల **లాభం** లేదని తెలిసింది.

  సద్గురు :- లాభం **లేదని** తెలుసుకున్నావు కదా! అదే **లాభం.**

- శిష్యుడు :- కోడి ముందా? గుడ్డు ముందా?

  సద్గురు :- ముందు నీవు దేనిని **చూస్తావో** అదే ముందు.

  ఇంకా చెప్పాలంటే 'ఈ రెండింటిని ఎరిగిన **నీవే** ముందు'.

- శిష్యుడు :- వానప్రస్థుడు **ఇంటి**వద్దనే ఉండవచ్చునా?

  గురువు :- వానప్రస్థుడికి **ప్రపంచమే** తన ఇల్లు. కాబట్టి **ఎక్కడైనా** తాను ఉండవచ్చు.